# నేను ఎక్కడ నుంచి సహాయము పొందగలను?

1. మీరు వంటరి వారు మరియు అసహాయులు అని భావించకూడదు అని నేను కోరుకొంటున్నాను. మేము అందరము మీతో ఉన్నాము.

2. మీ తల్లి తండ్రులు మీకు సహాయము చేయడము కొరకు ఉన్నారు. దయచేసి మీరు మీ తల్లి తండ్రులకు బరువు అని భావించకండి. వారితో మీ భావములను ఎలాంటి సంకోచము లేకుండా పంచుకోండి, మాట్లాడండి. రాగింగ్ కు గురి అవ్వడము మీ తప్పు కాదు. ఆ సంగతి వారు అర్ధము చేసుకుంటారు.

3. రాగింగ్ నియంత్రణ కార్యక్రమములో మేము మీకు సహాయము చేయడమునకు సిద్ధముగా ఉంటాము. మీరు ఏ సమయములో అయినా సరే 1800 180 5522 నంబర్ ద్వారా మాకు కాల్ చేయవచ్చు. అది ఒక ఉచిత ఫోన్ సర్వీస్. అలాగే మీరు మాకు helpline@antiragging.in అనే ఈ మెయిల్ ఎడ్రస్ కు మెయిల్ కూడా పంపవచ్చు.

4. మీ కళాశాల యాజమాన్యము మీకు సహాయము చేస్తారు సంకోచించకుండా వారిని సహాయము అడగండి. వారు మీకు తప్పనిసరిగా సహాయము చేస్తారు. స్థానిక పోలీస్ శాఖ వారు మరియు స్థానిక యాజమాన్యము వారు కూడా మీకు సహాయము చేస్తారు.

5. రాగింగ్ గురించి రాగింగ్ కు గురి అయిన వారు మాత్రమే కాదు, ఎవరైనా సరే రాగింగ్ గురించి ఫిర్యాదు రిజిస్టర్ చేయవచ్చు.మీరు ఎక్కడైనా రాగింగ్ జరుగుతున్నట్లుగా గుర్తిస్తే మీరు వెంటనే తప్పనిసరిగా కాల్ సెంటర్ కు తెలియచేయవలసి ఉంటుంది. అలా చేయడము మన బాధ్యత.

6. మీరు ఎవరో తెలియకుండా కూడా మీరు ఒక ఫిర్యాదును రిజిస్టర్ చేయవచ్చు. కానీ వివరములు తెలియకుండా ఏదైనా చర్య తీసుకోవడము కష్టము కాబట్టి మీరు ఈ ఆప్షన్ ను మీరు తప్పనిసరిగా వదలి వేయవలసి ఉంటుంది. మీ వ్యక్తిగత సమాచారము బయటకు ఇవ్వకుండా మేము తప్పకుండా రహస్యముగా ఉంచగలము.

7. మీ ఫిర్యాదు ప్రోగ్రెస్ ఎలా ఉందో తెలుసుకోవడము కొరకు మీరు రాగింగ్ వ్యతిరేక పోర్టల్ www.antiragging.in లోకి లాగ్ ఆన్ అవ్వవచ్చు లేదా www.amanmovement.org ను చూడవచ్చు.